ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 28.04.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నక్సలైట్లతో శాంతి చర్చల విషయంలో ఒక నిర్ణయం తీసుకునే ముందు కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా చర్చించాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
2. భూభారతి చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులే తీసుకోవాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు
3. తెలంగాణలో తమ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ధీమా వ్యక్తం చేశారు.
4. రాష్టంలో వచ్చే 24 గంటల్లో అక్కడక్కడ ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

------------------------------

**CM**

నక్సలైట్లతో శాంతి చర్చల విషయంలో ఒక నిర్ణయం తీసుకునే ముందు కాంగ్రెస్ పార్టీలో చర్చించాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్న అనంతరం ముఖ్యమంత్రి విలేకరులతో మాట్లాడారు. మంత్రివర్గ సహచరులతో

చర్చించిన తర్వాత ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తామని చెప్పారు. పార్టీ అధిష్టానానికి తెలియజేసి, పార్టీ సీనియర్ నేతలకు శాంతి కమిటీ అభ్యర్థనను తెలియజేస్తామని చెప్పారు. మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు ఈ అంశాలను పరిశీలించి, సమన్వయం చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పీపుల్స్ వార్ గ్రూప్ తో 2004లో జరిగిన చర్చల్లో వారిద్దరూ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఇలా ఉండగా నిన్న వరంగల్‌లో జరిగిన పార్టీ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కూడా శాంతి చర్చల కోసం ఇదే తరహా డిమాండ్ చేశారు.

**PN**

---------------------------

**CM-BRS**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభలో బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు ప్రసంగం నిరాశ నిస్పృహలు, వంచనల సమ్మేళనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో పదేళ్ల పాటు ఆ పార్టీ ప్రజలను దోచుకుందని ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నిస్తోందని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి సమావేశంలో స్పష్టత లేదని, అధికారాన్ని కోల్పోయామనే నిరాశను వ్యక్తం చేయడానికి బహిరంగ సభను వేదికగా చేసుకున్నారని అన్నారు.

**DESK**

---------------------------

**వరంగల్ జిల్లా**

పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారుచేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా భూభారతి చట్టాన్ని సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులే తీసుకోవాలని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ... అధికారులు రైతుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలన్నారు. నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని, 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

**వరంగల్ జిల్లా పి టి సి**

----------------------------

**వికారాబాద్ జిల్లా**

అందరికీ అందుబాటులో సులభంగా ఉండే విధంగా భూ భారతి చట్టం రూపొందిందని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఈరోజు వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు వేదికలో భూ భారతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం మీడియాతో

శాసనసభాపతి మాట్లాడుతూ..గత పాలకులు ధరణి పేరుతో రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేశారని విమర్శించారు.

**--------- బైట్.. గడ్డం ప్రసాద్ కుమార్ -----------**

**పీటీసీ**

--------------------------

## LOKAYUKTA

ఈ ఉదయం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ A. రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా BS జగ్జీవన్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జస్టిస్ రాజశేఖర్ రెడ్డి చేత గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు

**MSL**

**--------------------------**

## APPOINTMENT

ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి డాక్టర్ మర్రి చన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వైస్ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆమె. ఆ పదవీలో కొనసాగుతారు. ఈ పదవీలో ఆమె సర్వీసు నిబంధనలు వేరుగా జారీ

చేయనున్నట్లు జీఏడీ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు ఈరోజు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**PN**

-----------------------

**భూ భారతి చట్టం**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే ఆదర్శమని అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ఈరోజు సంగారెడ్డి జిల్లా హత్నూర లో భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... రైతులు, ప్రజల మేలు కోసం భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించేందుకు భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు.

**SANGARREDDY. PTC**

---------------------------

**భూభారతి చట్టంపై అవగాహన సదస్సు**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం-2025పై ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండల కేంద్రంలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేతో పాటు ఎమ్మెల్సీ దండే విటల్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**ఆసిఫాబాద్/పిటిసి**

-----------------

**KAVITHA**

నక్సలిజాన్ని అంతమొందించడానికి పోలీస్ శక్తి  ప్రయోగం పరిష్కారం మార్గం కాదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత అన్నారు. వెంటనే ఆపరేషన్ కాగర్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోని ప్రతి రాజకీయ పార్టీ ఈ విషయంలో కేంద్రానికి మద్దతు ఇస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

**PTC/HYD**

---------------------

**KTR**

తెలంగాణలో పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు హైదరాబాద్‌లో పార్టీ కార్యకర్తలు నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ... BRS అధ్యక్షుడు చంద్రశేఖరరావు నాయకత్వంపై తమకున్న అచంచల విశ్వాసాన్ని ప్రదర్శిస్తూ నిన్న పార్టీ సభకు హాజరైన లక్షలాది మందికి తారక రామారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సిల్వర్ జూబ్లీ సమావేశం భారత రాజకీయ చరిత్రలో అతిపెద్ద బహిరంగ సభలలో ఒకటిగా ఉందని, ఇది BRS ప్రజా బలానికి స్పష్టమైన నిదర్శనమని ఆయన అభివర్ణించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

**PN**

--------------------

**Mulugu Dist**

ములుగు జిల్లాలో గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం గత వారం రోజులుగా మహిళలకు జ్యుట్ బ్యాగ్ తయారీ,హస్తకళల పై **ఎస్ బీఐ** గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ ఇనిస్టిట్యూట్ ఉచిత శిక్షణ అందిస్తోంది. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న మహిళ స్వాతి ఆకాశావాణితో మాట్లాడుతూ...

**-------------- బైట్ స్వాతి ----------------**

**పీటీసీ**

-----------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పథకం కింద ప్రతినెల 6 కిలోల బియ్యం ఉచితంగా పొందుతున్నట్టు, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు పొన్నం శ్రీనివాస్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ... ఈ పథకం కింద తమ కుటుంబ సభ్యులు నలుగురికి కలిసి మొత్తం 24 కిలోల బియ్యం ఉచితంగా అందుతోందన చెబుతూ....

**----------- బైట్ శ్రీనివాస్ ------------**

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

---------------------

**WEATHER**

రాష్టంలో ఈ రోజు అక్కడక్కడ ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే 24 గంటల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి

జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన ఒక మోస్తరు వర్షాలు కురియవచ్చని తెలియజేసింది. ఈ జిల్లాల్లో ఎల్లో అప్రమత్తతను ప్రకటించారు.

**PN**

---------------------

**IPL**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ జట్టు - గుజరాత్ టైటాన్స్ జట్టుతో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-------------------------------

**LANGUAGE**

తెలంగాణలో సివిల్ జడ్జిగా నియామకానికి తెలుగులో ప్రావీణ్యం ఉండాలనే రాష్ట్ర నిబంధనను సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

**DESK**

------------------



**APPOINTMENT:**The outgoing Chief Secretary A. Santhi Kumari, has been appointed as vice-chairperson of the Dr. Marri Channa Reddy Human Resource Development institute. Ms. Shanti Kumari, who would retire from service on April

30th on attaining the age of superannuation, has been placed in full additional charge of the post of Dr. MCRHRD Institute's Vice chairperson until further orders. The terms and conditions of her service will be issued separately, GAD secretary M. Raghunandan Rao said in the orders issued today. PN 7

**KTR:** The Bharat Rashtra Samithi (BRS) Working President K.T. Rama Rao, said that the party will once again return to power in Telangana. Addressing party workers and leaders in Hyderabad today, Taraka Rama Rao expressed heartfelt gratitude to the lakhs of people who attended the meeting, demonstrating their unwavering faith in the leadership of BRS President Chandrashekar Rao. He described Silver Jubilee meeting as one of the largest public gatherings in Indian political history and a clear testament to the BRS's enduring public strength. Later, in a teleconference with party leaders across the State, He thanked every individual who contributed to the success of the event. PN 9

**LOKAYUKTA:** Former High Court Judge Justice A Rajasheker Reddy was sworn in as Lokayukta of Telangana at Raj Bhavan in Hyderabad today. Governor Jishnu Dev Varma administered oath of office to Justice Rajasheker Reddy in the presence of Chief Minister Revanth Reddy at a ceremony held in the Raj Bhavan. The Governor also administered oath of office to B.S. Jag Jeevan Kumar, former District and Sessions Judge, as Upa-Lokayukta of Telangana. Legislative Assembly Speaker Gaddam Prasad Kumar, Legislative Council Chairman Gutha Sukhender Reddy and other dignitaries were present on the occasion. MSL 8

**ED:** The Enforcement Directorate officials today carried out raids at five locations in old city in connection with Bhoodhan land case. The raids were conducted in old city, also at Meerpet and Viratnagar where houses of Munawar Khan, Quadeerunissa and MA Sukoor located. Documents were recovered from their houses. Telangana High Court has earlier expressed grave concern over senior

government officials procuring valuable Bhoodhan lands at Nagaram village of Maheshwaram mandal despite these lands were in prohibited list. PN8

**CM:** Chief Minister Revanth Reddy said the Congress party has to discuss the issue of peace talks with Naxalites in thorough before taking a stand. He told newsmen today after meeting senior Congress leader Jana Reddy at his residence in Hyderabad. He said government's position would be spelt later after discussions with the Cabinet colleagues. He said the party high command would be kept in the loop and the Peace Committee's request would be sent to the senior leadership. Chief Minister also said Jana Reddy and K Keshava Rao, adviser (Public Affairs) would look into these aspects and coordinate. He reminded that they both played a key role in the 2004 talks with the People's War Group in the combined Andhra Pradesh. Interestingly, Bharat Rashtra Samithi (BRS) chief and former Chief Minister K. Chandrasekhar Rao too made a similar demand for the peace talks at the party's public meeting in Warangal yesterday. It may be recalled Peace Committee members met Chief Minister Revanth Reddy and sought his intervention for a ceasefire on Operation Kagar yesterday. PN 14

**LANGUAGE:** The Supreme Court today refused to interfere with a Telangana High Court ruling that upheld a State rule requiring proficiency in Telugu for appointment as a Civil Judge. A two judge bench of the Supreme Court comprising of Justice B R Gavai and Justice A G Masih dismissed the petition filed by one Mohd Shujath Hussain. He argued that the Telangana Judicial Rules, 2023 unfairly excluded Urdu proficiency as a qualification. DESK 6

**FIRE:** A minor fire broke out in Unit-1 of Yadadri Thermal Power Station (YTPS) in Nalgonda district today, police said. The incident occurred at around 1.30 AM however no one was injured. The police said only some cables were burnt. The fire was brought under control immediately," a senior police official said. The cause of the fire is being investigated. PTC/NLG

**KAVITHA:** BRS MLC K Kavitha urged the Centre to immediately halt Operation Kagar and initiate peace talks with the Maoists, stressing that force was not the solution to end naxalism. She exuded confidence that every political party in the country would support the Centre in this cause. She said she firmly believes that the ideology of naxalism should be addressed only through dialogue and not by the use of force. PTC/HYD 5

**CM-BRS:** Chief Minister Revanth Reddy described Bharat Rashtra Samithi (BRS) chief Chandrasekhar Rao's address at party's Silver Jubilee meeting public meeting as a combination of frustration and deception. He said BRS trying to hoodwink people of Telangana about its tenyear 'loot' of the newly formed State Speaking to reporters in Hyderabad today Chief Minister said former Chief Minister's address at meeting lacked clarity and used it as platform to show his frustration over loss of power. He said Chandrashekar Rao's only intention now is to blame Congress for all ills the later created during last 10 years. The Chief Minister said his government had launched several welfare schemes in the last 17 months as promised, and now effort was on streamlining them. DESK10

**IPL :** In IPL T20 Cricket, hosts Rajasthan Royals will face Gujarat Titans at Swai Mansingh Stadium in Jaipur this evening. The match is schedule to begin at 7.30 pm. The Royals head into the clash on the back of a five-match winless streak are currently at ninth position with 4 points in points table. Former champions Gujarat Titans having second spot in the table with 12 points are eyeing their third consecutive victory. NSD 5

**WEATHER:** Light to Moderate Rain or Thunder showers very likely to occur at isolated places over Telangana. Thunderstorm accompanied with Lightning and gusty winds very likely to occur at isolated places in Mulugu, Bhadradri Kothagudem, Khammam, Mahabubabad, Warangal, Hanamkonda, Jangaon,

Siddipet and Yadadri Bhuvangiri districts of Telangana. Yellow alert has been issued in these districts. PN 6

**<u>SHANTI VANAM:</u>** The three-day 125th birth anniversary celebrations of Pujya Babuji Maharaj – the second in the lineage of Masters of Shri Ram Chandra Mission – will be celebrated with great fervour at the world's largest meditation hall at Kanha Shanti Vanam at Cheguru village near Shadnagar on the outskirts of the Hyderabad from tomorrow. The event, brought in association with the Union Ministry of Culture by Heartfulness Institute, will be graced by Telangana Governor Jishnu Dev Verma and StateTourism Minister Jupally Krishna Rao. Over 25000 participants from across the world are slated to join the three-day event. PN 8

**<u>RANA:</u>** The 26/11 Mumbai terror attack mastermind, Tahawwur Hussain Rana, who was recently extradited from the United States, was produced before a special National Investigation Agency (NIA) court today. The central agency has now sought 12 more days of police custody to continue its probe. Delhi Patiala House Court has reserved the order. The development comes after he completed an 18-day NIA remand. Rana was presented before Special NIA Judge Chander Jit Singh, with the investigative team led by senior advocate Dayan Krishnan appearing in court. As per the reports, advocate Piyush Sachdeva, appointed by the Delhi Legal Services Authority, will represent Tahawwur Rana.**(ONLY FOR URDU)** NSD 9

**<u>HEADLINES</u>**

1. Chief Minister Revanth Reddy says Congress party has to discuss the issue of peace talks with Naxalites in thorough before taking a stand.
2. Chief Minister Revanth Reddy describes Bharat Rashtra Samithi (BRS) chief Chandrasekhar Rao's address at party's Silver Jubilee public meeting as a combination of frustration and deception.

3. Former High Court Judge Justice A Rajasheker Reddy sworn in as Lokayukta of Telangana today.

4. Bharat Rashtra Samithi (BRS) Working President K.T. Rama Rao express confidence his party will once again return to power in Telangana.

**ORDER**

CM – CM BRS – LOKAYUKTA – APPOINTMENT – ED- FIRE

**BREAK**

KAVITHA – LANGUAGE – KTR – WEATHER – IPL – RANA – SHANTI VANAM- OTHER ITEMS IF ANY....